వలంటీర్లే జగనన్న సైనికులు

- 'వలంటీర్లకు వందనం'లో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

ఓడీచెరువు: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సీఎం జగన్‌తో సాకారమైందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వలంటీర్లకు వందనం కార్యక్రమం జరిగింది. ఓడీచెరువు, అమడగూరు, నల్లమాడ మండలాల్లోని 637 మంది వలంటీర్లకు పురస్కారాలు అందజేసి, సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం ఎలాంటి పైరవీలకు ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందుతోందన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాలు వలంటీర్ వ్యవస్థ వైపు చూస్తుంటే చంద్రబాబు మాత్రం తను అధికారంలోకి వస్తే వలంటీర్ వ్యవస్థను రద్దు చేస్తానని చెబుతున్నారని తెలిపారు. తిరిగి తన దళారి వ్యవస్థ అయిన జన్మభూమి కమిటీలను వేస్తానంటున్నారని తెలిపారు. వలంటీర్ వ్యవస్థ, పథకాలు అందాలంటే జగనన్నను మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. పథకాలను ఇంటి వద్దకే అందజేస్తున్న వలంటీర్ల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి, కన్వీనర్ రాజు నాయుడు, ఓడీచెరువు, అమడగూరు ఎంపీపీలు ఫర్వీన్ భాను ప్రసాద్ రెడ్డి, పార్టీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షామీర్ బాషా, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, అమడగూరు, నల్లమాడ మండలాల కన్వీనర్లు సూర్యనారాయణ రెడ్డి, సూర్యనారాయణ, జేసీఎస్ కన్వీనర్ ఆనంద్ రెడ్డి, బూత్ లెవెల్ మేనేజర్ గోవర్ధన్ రెడ్డి, జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు వెంకటరంగారెడ్డి, వైఎస్సార్‌సీపీ యూత్ కన్వీనర్ హరినాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఓడీచెరువు: పురస్కారాలు అందుకున్న వలంటీర్లతో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పుట్టపర్తి: కార్యక్రమానికి హాజరైన వలంటీర్లు

వలంటీర్ల సేవలు అమూల్యం

పుట్టపర్తి: సీఎం జగన్ గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను తీసుకొచ్చి ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. పథకాలను ఇంటి వద్దకే వెళ్లి అందజేస్తున్న వలంటీర్లను గౌరవించడం బాధ్యతగా భావిస్తామని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శనివారం పుట్టపర్తి టౌన్, పుట్టపర్తి రూరల్, బుక్కపట్నం, కొత్తచెరువు మండలాల పరిధిలోని వలంటీర్లను పుట్టపర్తిలో ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1వ తేదీన తలపుతట్టి అవ్వాతాతలకు పింఛన్లు అందించి వారి ఇళ్లలో వలంటీర్లు వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. నియోజకవర్గంలోని 6 మండలాల పరిధిలో 1,500 మంది పై చిలుకు వలంటీర్లను సన్మానించామన్నారు. సేవలకు మెచ్చి ప్రభుత్వం ప్రోత్సాహక నగదు అందజేస్తోందన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు, ఆయా మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల కన్వీనర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే మత్స్యకారులకు న్యాయం


బుక్కపట్నం చెరువులోకి చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి టౌన్: వైఎస్సార్‌సీపీతోనే మత్స్యకారులకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం బుక్కపట్నం చెరువు సంఘం, మత్స్యశాఖ ఏడీ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 1.67 లక్షల మూడు రకాల కాట్ల, రోప్ యర్ర మచ్చల చేప పిల్లలను బుక్కపట్నం చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. మత్స్యకారులను ఆదుకొనేందుకు గత 4 సంవత్సరాలుగా చెరువు సంఘాలను అభివృద్ధి చేసిందన్నారు. గత ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకోవడంతో పూర్తిగా విఫలమైందని తెలిపారు. అయితే వైఎస్సార్‌సీపీ పాలనలో మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెరిగాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ అవుటాల రమణారెడ్డి, మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్ రాజు, సింగల్‌విండో అధ్యక్షుడు నాగభూషణ, ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు సోముశేఖర్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ భాస్కర్, ఏఈ జమునాబాయి, మత్స్యకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీకి ఎదురు దెబ్బ


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి టౌన్: పుట్టపర్తి మండలంలో టీడీకి ఎదురు దెబ్బ తగిలింది. మార్లపల్లి ఎస్సీ కాలనీకి చెందిన పలు కుటుంబాలు పుట్టపర్తిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో వారు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. కొద్ది సంవత్సరాలుగా టీడీపీ ఉన్నా న్యాయం జరగలేదన్నారు. ముఖ్యమంత్రి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి చూసి పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సరసారెడ్డి, సచివాలయాల కన్వీనర్ మల్లికార్జున, మన్సిపల్ వైస్ చైర్మన్ తిప్పన్న, మాజీ నెడ్ క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, మాజీ కౌన్సిలర్ సాయి పాల్గొన్నారు.

కరుణించు.. సరస్వతీ మాత

తాడిమర్రి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ జరుపుకున్నారు. తొలుత విద్యార్థులు, అధ్యాపకులు చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి అందంగా అలంకరించారు. కొబ్బరి, మామిడి ఆకుల తోరణాలు, పూలమాలలతో పందిరి ఏర్పాటు చేశారు. అనంతరం సరస్వతీ దేవతకు కొబ్బరి కాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్ బాబు, అధ్యాపకులు పోతలయ్య, భాస్కర్‌రెడ్డి, నాగరాజు, చంద్రకళ పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆంజనేయ స్వామి ఆలయానికి విరాళం


విరాళం అందజేస్తున్న అశోక్ కుమార్ దంపతులు

నల్లచెరువు: పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో వివాహ, శుభకార్యాలకు అనుగుణంగా కుర్చీల ఏర్పాటుకు అనంతపురానికి చెందిన అశోక్ కుమార్, లక్ష్మిశోభ దంపతులు రూ.లక్ష విరాళం ఇచ్చారు. శనివారం ఈ మొత్తాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ దేవరింటి భాస్కర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ సభ్యులు పూలమాలలతో ఘనంగా సన్మానించి స్వామి చిత్రపటాన్ని బహూకరించి ప్రసాదాలు అందజేశారు.

గరుడ వాహనంపై లక్ష్మీచెన్నకేశవుడి వైభవం



ధర్మవరం అర్బన్: పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయంలో శనివారం సాయంత్రం పౌర్ణమి సందర్భంగా గరుడోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు దాశెట్టి సుబ్రహ్మణ్యం, సభ్యులు, డైరెక్టర్ల సమక్షంలో గరుడ వాహనంపై లక్ష్మీచెన్నకేశవ స్వామిని కొలువుదీరి పురవీధుల్లో ఊరేగించారు. గోదా రంగనాథ మహిళా సంఘం సభ్యులు కోలాటం ఆడుతూ ఆకట్టుకున్నారు. అలాగే పట్టణంలోని మార్కెట్‌యార్డు సమీపంలో ఉన్న రమణ మహర్షి ఆశ్రమంలో పౌర్ణమి సందర్భంగా అరుణాచల శివ నామస్మరణతో భక్తులు రమణ మహర్షికి పూజలు చేశారు. అనంతరం మహా పరిపూర్ణ శాంతి యాగం చేశారు.

3న పల్స్‌పోలియో


మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ సెల్వియా సాలోమాన్

ధర్మవరం అర్బన్: పల్స్‌పోలియోను విజయవంతం చేయాలని డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ సెల్వియా సాలోమాన్ తెలిపారు. పట్టణంలోని ఎన్జీఓ హోమ్‌లో శనివారం పల్స్‌పోలియోపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మార్చి 3వ తేదీన దేశ వ్యాప్తంగా అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 5 సంవత్సరాల్లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయాలన్నారు. పట్టణంలో 67 పల్స్‌పోలియో బూత్‌లను ఏర్పాటు చేశామన్నారు. మార్చి 3వ తేదీ పోలియో చుక్కలను బూత్‌లలో వేయాలన్నారు. 4, 5 తేదీల్లో ఇంటింటా తిరుగుతూ పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలకు చుక్కలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో పీపీ యూనిట్ మెడికల్ ఆఫీసర్లు సురేష్‌నాయక్, శ్రావణి, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యులు శ్వేత, ప్రియాంక, చంద్రిక, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతోనే సమస్యల పరిష్కారం


మాట్లాడుతున్న ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి

పుట్టపర్తి టౌన్: ప్రభుత్వ ఉద్యోగులు ఐక్యంగా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని శ్రీసత్యసాయి జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పుట్టపర్తి విమానాశ్రయం సమీపంలో ఉన్న జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో తాలూకా ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి సంఘం బలోపేతం చేయడానికి ప్రణాళికలు తయారుచేశారు. అనంతరం అజెండా మేరకు వివిధ అంశాలపై చర్చించి పలు అంశాలపై తీర్మానం చేశారు. ఉద్యోగుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలన్నారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రమణ, జిల్లా సహాధ్యక్షులు ఫక్రోద్దీన్, ఉపాధ్యక్షులు నాగసురేష్, లక్ష్మయ్య, సూర్యనారాయణ, కాలమయ్య, రమణారెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

ధర్మవరం రూరల్: ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి సత్యసాయి జిల్లా వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ విభాగం జనరల్ సెక్రటరీ సి.రమేష్ శనివారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ట్రేడ్ యూనియన్ విభాగ కమిటీలో జనరల్ సెక్రటరీగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం



మాట్లాడుతున్న సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్, టీడీపీ నాయకులను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్, ఎస్ఎండీ ఇస్మాయిల్ తదితరులు

కదిరి అర్బన్: ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందని సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ అన్నారు. శనివారం పట్టణంలోని కార్పెంటర్స్ అండ్ టింబర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆత్మీయులకు కష్ట సుఖాల్లో తోడుగా ఉంటానని చెప్పారు. గతంలో తమ స్వంత వ్యాపారమైన ఆయిల్ మిల్ నిర్వహించే స్థలంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని రెండోసారి గెలిపించుకునేందుకు సైనికుల్లా ప్రతి ఒక్కరూ కష్టపడాలన్నారు. అనంతరం పలువురికి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మహ్మద్ షాకీర్, మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, నాయకులు డా.బత్తల వెంకటరమణ, వజ్రభాస్కర్‌రెడ్డి, సాదత్ అలీఖాన్, అధికార ప్రతినిధి ఫయాజ్, టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

కదిరి అర్బన్: పట్టణంలోని 14వ వార్డులో మిలటరీ ఆంజనేయులు ఆధ్వర్యంలో శనివారం టీడీపీ నుంచి పలు కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్, మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాస రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఫయాజ్, నాయకులు వజ్రభాస్కర్‌రెడ్డి తదితరులు టీడీపీ నాయకులను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పలువురు పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో మీనా కుమారి, మహ్మద్, ఖాదర్‌వలి, వినయ్, జిలాన్, రమణమ్మ, బీబీజాన్, హాజీరా పర్వీన్ సుజాతో పాటు పలువురు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

తలుపుల: మండలంలోని పొలతలవాండ్లపల్లి పంచాయతీలోని నాయినివారిపల్లిలో కొంతకాలంగా తాగునీటి సమస్య నెలకొంది. ఈ విషయాన్ని సర్పంచ్ పెద్దినాయుడు, గ్రామస్తులు చలపతినాయుడు, ప్రభాకర్, భాస్కర్, కొండమనాయుడు తదితరులు సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్, వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు పూలశ్రీనివాసులురెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తాగునీటి మోటార్‌కు సింగల్ ఫేస్ విద్యుత్ లైన్ ఏర్పాటుకు సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్ రూ.లక్ష, సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులురెడ్డి రూ.80 వేలు వారి కార్యాలయాల్లో అందజేశారు.

వైఎస్సార్‌సీపీలోకి వెల్లువలా చేరికలు

- బీజేపీ నాయకుడు పెద్దకోట్ల చంద్రమోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీలో చేరిక
- ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్న 60 కుటుంబాలు


వైఎస్సార్‌సీపీలో చేరిన పెద్దకోట్ల చంద్రమోహన్‌రెడ్డికి కండువా వేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీలో చేరికలు పెరుగుతున్నాయి. శనివారం సాయంత్రం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సమక్షంలో బీజేపీ నాయకుడు పెద్దకోట్ల చంద్రమోహన్‌రెడ్డితో పాటు అతని అనుచరులు, 60 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పార్టీ వారికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేసిన అభివృద్ధికి ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరానని పెద్దకోట్ల చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. పార్టీలో చేరిన వారిలో పెద్దకోట్ల మొహమ్మద్ రఫీ, పెద్దకోట్ల నరేంద్రరెడ్డి, పెద్దకోట్ల నరసింహారెడ్డి, వరిమడుగు మల్లిరెడ్డి, మారపురెడ్డి సుధాకర్‌రెడ్డి, మారపురెడ్డి ఎల్లారెడ్డి, కన్నంపల్లి రఘునాథ్ రెడ్డి, చాగంటి శివారెడ్డి, జంబులూరి సంతోష్‌రెడ్డి, జంబులూరి సతీష్‌రెడ్డి, జంబులూరి నాగమోహన్ రెడ్డి, జంబులూరి జనార్ధన్‌రెడ్డి, కసిరెడ్డి అమర్‌నాథ్ రెడ్డి, జంబులూరి చంద్రశేఖర్‌రెడ్డి, జంబులూరి జయపాల్‌రెడ్డి, జంబులూరి వెంకటరెడ్డి, జంబులూరి ఆదినారాయణరెడ్డి, జంబులూరి హేమచంద్రరెడ్డి, బూడిదపల్లి భాస్కర్‌రెడ్డి, కంచెం పెద్దిరెడ్డి, కంచెం వెంకటరామిరెడ్డి, గడ్డం నారాయణరెడ్డి, జంబులూరి వెంకటరామిరెడ్డి, చిన్నప్పయ్య గారి చౌరెడ్డి, పెద్దకోట్ల ఆదినారాయణ, మట్టేకుల శ్యాంరెడ్డి తదితరులు ఉన్నారు.

దొరిగల్లులో..

ముదిగుబ్బ మండలం దొరిగల్లుకు చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ పార్టీలోకి చేరారు. వారందరికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో వేపరాళ్ల సూరి, నరసన్న, జి.నరసింహులు, జి.పెద్దిరాజు, నరసింహులు, సి.చంద్రశేఖర్, మనోహర్, సోమశేఖర్, శ్రీహరి, ఆంజనేయులు, ప్రసాద్, ఎం.శశి, లక్ష్మాచారి, క్రిష్ణయ్య, గంగరాజు, సునిల్ కుమార్, శ్రీనాథ్ కుటుంబాలు ఉన్నాయి.

సంక్షిప్త సమాచారం

గీతాంజలికి డాక్టరేట్

ముదిగుబ్బ: మండల కేంద్రానికి చెందిన లింగుట్ల గీతాంజలి ఈనెల 21వ తేదీన ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్ చేతుల మీదుగా లింగుట్ల గీతాంజలి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. మీరట్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి విశ్వ విద్యాలయంలో 2020-23సంవత్సరంలో కీటక శాస్త్ర విభాగంలో డాక్టర్ హేమ్‌సింగ్ ప్రొఫెసర్ ఆధ్వర్యంలో పీహెచ్‌డీ పూర్తి చేసినట్లు గీతాంజలి తెలిపారు. ఆవాలు పంటలో వచ్చే పేనుబంక పురుగుపై పరిశోధనలు చేసినట్లు పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నల్లచెరువు: మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ రవికుమార్ శనివారం సిబ్బందితో కలిసి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు.

అమడగూరు: మండలంలోని పూలకుంటపల్లి, లోకోజుపల్లి పోలింగ్ కేంద్రాలను శనివారం తహసీల్దార్ రామనాథరెడ్డి పరిశీలించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులపై బీఎల్‌ఓలతో చర్చించారు. మండల వ్యాప్తంగా ఉన్న 29 పోలింగ్ స్టేషన్లలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటరెడ్డి, ఆర్ఐ ఈశ్వరయ్య పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన

గాండ్లపెంట: మండల కేంద్రంలోని వైఎస్సార్ కూడలిలో ఏపీ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జనజాగృతి సంస్థ సంయుక్తంగా శనివారం ఎయిడ్స్ నివారణపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవీ వ్యాప్తి, నివారణకు తీసుకోవాలన్సి జాగ్రత్తలను పాటల రూపంలో వివరించారు. క్షయ, సుఖవ్యాధులపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి మహేశ్వరమారుతి, సూపర్‌వైజర్ ఉపేంద్రారెడ్డి, హెచ్ఈ విజయ్ కుమార్, సంస్థ మేనేజర్ శ్రీనివాసులు, జనజాగృతి సిబ్బంది నిర్మల, శైలజా, ఉషారాణి పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య పరిష్కారానికి చర్యలు

అమడగూరు: విద్యుత్ కోతలతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పరిష్కరించారు. శనివారం కసముద్రంకు చెందిన పలువురు రైతులు అమడగూరు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్దకు చేరుకుని విద్యుత్ కోతలపై నిరసన తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ భర్త శివశంకర్‌రెడ్డి సబ్‌స్టేషన్‌కు చేరుకుని విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి విషయాన్ని తెలియజేశారు. ఎమ్మెల్యే విద్యుత్‌శాఖ ఉన్నతస్థాయి అధికారులతో మాట్లాడారు. విద్యుత్ నిల్వ కోసం అవసరమయ్యే కెపాసిటర్ బ్యాంకును ఏర్పాటు చేయడానికి తగిన నిధులు సమకూరుస్తామని తెలిపారు. వెంటనే రైతుల సమస్యను తీర్చాలన్నారు. అలాగే రైతులు కోరిన మేరకు విద్యుత్ వేళలను మార్చాలని ఆదేశించారు. సోమవారం కొత్తగా కెపాసిటర్ బ్యాంకును ఏర్పాటు చేసి విద్యుత్ కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలను తెలియజేశారు.

దర్శనమల పీహెచ్‌సీ పరిశీలన

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని దర్శనమల పీహెచ్‌సీని శనివారం పెనుగొండ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ మంజువాణి, ధర్మవరం డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సెల్వియా సాల్మన్, జిల్లా క్షయ, కుష్ఠు నివారణ అధికారి డాక్టర్ తిప్పయ్య సందర్శించారు. ధర్మవరం మండలంలో క్షయ వ్యాధితో బాధపడుతున్న వారిని పిలిపించి వారికి రావాల్సిన మందులు, పోషణ సంబంధించిన సరుకులు సక్రమంగా అందుతున్నాయా? అని ఆరా తీశారు. దర్శనమల పీహెచ్‌సీ వైద్యాధికారి పుష్పలత, సీహెచ్ఓ కళావతి, సూపర్‌వైజర్లు రాజశేఖర్‌రెడ్డి, జైతూన్‌బీ, పిపిఎం కోఆర్డినేటర్ నాగమణి, ఎస్‌టీఎస్ రహమత్‌బాషా, ఎరుకులప్ప పాల్గొన్నారు.

చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోండి

కదిరి అర్బన్: ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి 2024-25 విద్యాసంవత్సరం పుస్తకాలను పాఠశాలలో విక్రయిస్తున్న చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఏ విద్యార్థి సంఘం నాయకులు కోరారు. శనివారం చెన్నకృష్ణకు వినతిపత్రం సమర్పించారు. వచ్చే విద్యా సంవత్సరం అడ్మిషన్లు ఈనెల 15 నుంచే ప్రారంభించారని తెలిపారు. చర్యలు తీసుకోకుంటే ఉద్యమిస్తామన్నారు. కిరణ్, పృథ్వీ, రాజ్, ప్రదీప్ పాల్గొన్నారు.

కమనీయం.. తడక మహోత్సవం


హారతి తీసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి


పూజలు చేస్తున్న సమన్వయకర్త శాంతమ్మ

పుట్టపర్తి: బుక్కపట్నం మండల పరిధిలోని చంద్రాయునిపల్లి సమీపంలో కొండలో వెలసిన చెన్నకేశవ స్వామి తడక మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మ స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అంతకు ముందు వీరికి తరుగు వంశీయులు, ఆలయ పూజారులు ఘనంగా స్వాగతం పలికి ప్రసాదాలు అందజేశారు. స్వామి దర్శనానికి విచ్చేసిన వేలాది మంది భక్తులకు తరుగు వంశీయులు అన్నదానం చేశారు. జిల్లా నలుమూలల నుంచే కాక పొరుగు రాష్ట్రం కర్ణాటక నుంచి భక్తులు పెద్ద ఎత్తున కొండపైకి చేరుకున్నారు. స్వామికి వచ్చిన కానుకలను దేవదాయ శాఖ అధికారులకు అప్పగించారు.

ప్రజలంతా వైఎస్సార్‌సీపీ పక్షమే..


పాదయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి, వార్డు సచివాలయాల కన్వీనర్ చందమూరి నారాయణరెడ్డి


బత్తలపల్లిలో పాదయాత్ర బృందానికి సంఘీభావం తెలిపిన ఎంపీపీ, మాజీ కన్వీనర్ తదితరులు

ధర్మవరం: పట్టణంలోని శివానగర్ శివాలయం వద్ద శనివారం చందమూరి నారాయణరెడ్డి తలపెట్టిన పాదయాత్రను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పాదయాత్ర చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేసి వైఎస్సార్‌సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని సూచించారు. ధర్మవరం పట్టణం నుంచి ప్రారంభమైన పాదయాత్ర రెండు రోజులపాటు జరగనుంది. ఆదివారం రాత్రికి తాడిమర్రి మండలం చిల్లవారిపల్లి కాటికోటేశ్వరస్వామి ఆలయానికి చేరుకుంటుందని వైఎస్సార్‌సీపీ పట్టణ సచివాలయాల కన్వీనర్ చందమూరి నారాయణరెడ్డి తెలిపారు. గత ఎన్నికల సమయంలో కూడా వైఎస్సార్‌సీపీ గెలవాలని కాటికోటేశ్వరస్వామి క్షేత్రం వరకు పాదయాత్ర చేపట్టినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, పట్టణాధ్యక్షుడు కోటిరెడ్డి బాలిరెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు మాసపల్లి సాయికుమార్, గోరకాటి పురుషోత్తంరెడ్డి, గజ్జల శివ, కడప రంగస్వామి, తొండమాల రవి, ఉడుముల రాము, కేతా లోకేష్, చింతా భాస్కర్‌రెడ్డి, గుర్రం శ్రీనివాసరెడ్డి, చాంద్‌బాషా, పరంధామరెడ్డి, బైముతక రమణ, చెలిమి పెద్దన్న, కత్తె పెద్దన్న, పెద్దిరెడ్డిగారి శ్రీనివాసులు, చిల్లవారి భాస్కర్‌రెడ్డి, జింకా కంబగిరి, దాసునాయక్, తోపుదుర్తి వెంకట్రాముడు, తీర్థాల వెంకటరమణ, గుండా ఈశ్వరయ్య, కోళ్లమొరం శంకర్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: ప్రతిపక్షాలు మూకుమ్మడిగా వచ్చినా ప్రజలంతా వైఎస్సార్‌సీపీ వైపే ఉన్నారని ధర్మవరం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్ చందమూరి నారాయణరెడ్డి అన్నారు. ధర్మవరం పట్టణం నుంచి ప్రారంభమైన పాదయాత్ర బత్తలపల్లికి చేరుకోగానే ఎంపీపీ బగ్గిరి త్రివేణి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి, బయపరెడ్డి దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, సర్పంచు చెడిపోతుల గోపాల్, ఉప సర్పంచ్ కోళ్లమొర్రం చెన్నకృష్ణారెడ్డి, బండి నాగభూషణ, నాయకులు దివాకర్‌రెడ్డి, ముసలప్ప, కప్పల నాగన్న, కోటి వీరనారప్ప, కమతం శంకర్, నాగభూషణ, మందల నారాయణ, ఈశ్వరయ్య, హరినాథ్, పోట్లమర్రి బడా, రామాంజి, షేక్షావలి, షాషావలి, బండి ఆదినారాయణ, సంజీవపురం నందా, బొంతల రాఘవ, వెంకటరాముడు, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: వైఎస్సార్‌సీపీ విజయం సాధించాలని కోరుతూ చందమూరి నారాయణరెడ్డి చేపట్టిన పాదయాత్రకు గొట్లూరు, నాగలూరు గ్రామాల వద్ద ఘన స్వాగతం లభించింది. నాగలూరు వద్ద వైస్ సర్పంచ్ మంజునాథరెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.

ముగిసిన సప్తదశ వార్షిక బ్రహ్మోత్సవాలు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని కొత్తపేట లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న సప్త దశ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ముగిశాయి. శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు అర్చకులు వేదమంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తులను ప్రత్యేక పల్లకిలో ఊరేగించారు.